సూర్య
www.suryaa.com
18 వ వసంతంలోకి ...

మంగళవారం 18 ఫిబ్రవరి 2025 , పేజీలు 05

అదిలాబాద్ - మంచిర్యాల



సూర్య
www.suryaa.com
★ నిర్మల్ ★ కొమురంభీం ఆసిఫాబాద్

### విద్యార్థులు క్రమశిక్షణ,

# సమయపాలన పాటిస్తూ పరీక్షలకు సన్నద్ధం కావాలి

### - ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**సోన్, ఫిబ్రవరి 17 సూర్య మేజర్ న్యూస్:**

విద్యార్థులు క్రమశిక్షణ, సమయపాలన పాటిస్తూ పదవ తరగతి



పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. సోమవారం మండలం లోని లెఫ్ట్ పోచంపాడ్ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తరగతి గది లో విద్యార్థులను పలు సబ్జెక్టుల్లో ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు. ( మిగితా...2లో )


### దివ్యాంగులకు సహాయకంగా

# ఉపకరణాల పంపిణీకి చర్యలు

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ,సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలోని దివ్యాంగులకు ఉపయోగపడే విధంగా జిల్లా, మహిళ, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ, అలింకో సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో సహాయ ఉపకరణములను ఉచితంగా పంపిణీ చేసేందుకు అర్హులైన వారిని ఎంపిక చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మైనార్టీ ఫంక్షన్ హాల్లో జిల్లా సంక్షేమ శాఖ అధికారి రాఖాన్, అలింకో




సంస్థ ప్రస్తేటిస్ట్ అర్థోటిస్ట్ వైద్యులు డా. సునీత సుభాదర్శిని బాస్ లతో కలిసి 4 రకాల వైకల్యాలు కలిగిన దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు పంపిణీ చేసేందుకు అర్హుల ఎంపిక కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగత్వ శాతం, అర్హతను బట్టి దివ్యాంగులకు అవసరమైన సహాయ ఉ పకరణాలు అందించడం జరుగుతుందని తెలిపారు. దిద్యాంగులు ఈ కార్యక్రమానికి హాజరై వారి వివరాలు నమోదు చేసుకున్నారని, ఎంపిక ప్రక్రియ పూర్తి అయిన తరువాత అలింకో సంస్థ ద్వారా వారికి కావలసిన ఉపకరణములు త్వరలోనే అందజేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ శిబిరంలో దివ్యాంగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భోజనం, మజ్జిగతో పాటు త్రాగునీరు, హెల్ప్ డెస్క్, రిజిస్ట్రేషన్ కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ( మిగితా...2లో )

# ఎమ్మెల్సీ ఎన్నికల ఆత్మీయ సమ్మేళనం సభల్లో పాల్గొన్న మంత్రి సీతక్క

**ఆదిలాబాద్ ఫిబ్రవరి 16,సూర్య మేజర్ న్యూస్**

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డిని గెలిపించాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ శ్రేణులపై ఉందని మంత్రి సీతక్క అన్నారు.సోమవారం ఆదిలాబాద్ పట్టణంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం సభల్లో సీతక్కతో పాటు పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క, పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ నరేందర్ రెడ్డి కూడా మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లాగే పట్టభద్రుల గొంతుకగా నిలుస్తారని హామీ ఇచ్చారు.ఉమ్మడి ఆదిలాబాద్ ఉద్యమ చైతన్యం ఉన్న జిల్లా అని అన్నారు. ఎవరికి ఓటు వేయాలో, ఎవరిని చట్టసభల్లోకి పంపించాలో ఇక్కడి ప్రజలకు బాగా తెలుసని అన్నారు. అధికారంలోకి వచ్చి ఏడాదిలోనే రాష్ట్రంలో 55 వేల మందికి పైగా ఉద్యోగాలు కల్పించామని తెలిపారు. ఇచ్చిన హామీ మేరకు ఉచిత బస్సు, ఉచిత కరెంట్, రైతు భరోసా,




రైతు రుణమాఫీ,రూ.500 గ్యాస్ సిలిండర్‌ను అమలు చేశామని అన్నారు.నరేందర్ రెడ్డిని గెలిపించాలని నాలుగు జిల్లాల పట్టభద్రులను అభ్యర్థిస్తున్నాని సీతక్క విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విట్టల్,జిసిసి చైర్మన్ కొట్నాక తిరుపతి,రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి,ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు,మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల్ చారీ,మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి, ,పలువురు పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పట్టభద్రులు తదితరులు పాల్గొన్నారు.

### ఆదాయపు పన్ను చెల్లింపు ప్రక్రియ

# సక్రమంగా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**



జిల్లాలో వ్యవసాయ, వ్యవసాయేతర భూముల రిజిస్ట్రేషన్, మార్పుల ప్రక్రియలలో భాగంగా సబ్-రిజిస్ట్రార్తో పాటు మండల తహశిల్దార్ కార్యాలయంలో జరిగే లావాదేవీలకు సంబంధించి వచ్చే ఆదాయానికి పన్ను చెల్లింపు ప్రక్రియ సక్రమంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్,మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు,హరికృష్ణ, ఐ.టి. అధికారి సూర్యభగవాన్‌లతో కలిసి సబ్-రిజిస్ట్రార్,మండలాల తహశిల్దార్లతో ఆదాయపు పన్ను చెల్లింపు,రికార్డుల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ( మిగితా...2లో )

# ఎమ్మెల్సీ ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్

**నిర్మల్ ఫిబ్రవరి 17, సూర్య మేజర్ న్యూస్**

పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలోని ఎమ్మెల్సీ ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాన్ని సోమవారం అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సామాగ్రి భద్రతపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.ఎన్నికల సామాగ్రిని అత్యంత జాగ్రత్తగా భద్రపరచాలని అధికారులను ఆదేశించారు. ఎప్పటికప్పుడు జిల్లాకు చేరుతున్న సామాగ్రి వివరాలను సంబంధిత రిజిస్టర్లలో జాగ్రత్తగా నమోదు చేయాలన్నారు. కార్యాలయంలో నిర్వహిస్తున్న పలు ఎన్నికల సామాగ్రి రిజిస్టర్లను తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రత్నకళ్యాణి, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.




# పదవ తరగతి ప్రత్యేక తరగతులను ప్రతిరోజూ పర్యవేక్షించాలి

### ,,జిల్లా పాలనాధికారి రాజర్షి షా

**ఆదిలాబాద్ ఫిబ్రవరి 17,సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి మండలాల వారీగా పాఠశాలలకు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందనీ, ప్రతీ పాఠశాలలో మౌళిక వసతుల కల్పన తో పాటు, మెనూ ప్రకారం భోజనం, స్నాక్స్, ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతుల పై దృష్టి సారించాలని, విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ఉండేందుకు అవగాహన కల్పించాలని ఆన్నారు విద్యార్థుల కోసం



రూపొందించిన అభ్యాస దీపికలు,తెలుగు,హిందీ, ఇంగ్లీషు, లాంగ్వేజ్ లకు సంబంధించిన సబ్జెక్ట్ టీచర్స్ లకు ఇవ్వడం జరిగిందని, అభ్యాస దీపికల పై పూర్తి అవగాహన కల్పించాలని తెలిపారు.ప్రతి రోజు ప్రత్యేక తరగతులకు హాజరై విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు చేయాలనీ ,గంటపాటు విద్యార్థులతో స్పెండ్ చేసి సబ్జెక్టుల పై నివృత్తి చేయాలనీ ఆన్నారు.అనంతరం జన్ మన్ యోజన పథకం కింద చేపడుతున్న అంగన్వాడి భవనాలు, కొత్త అంగన్వాడి భవనాలు మంజూరైన వాటి నివేదికలు త్వరగా పంపాలని డి డబ్ల్యూ ఓ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# విద్యార్థులు క్రమశిక్షణ, సమయపాలన పాటిస్తూ పరీక్షలకు సన్నద్ధం కావాలి

**- ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**మొదటి పేజీ తరువాయి...**

గణితం సబ్జెక్టుకు సంబంధించి లెక్కలను విద్యార్థులచే చేయించారు. పరీక్షలు సమీపిస్తున్నందున ఉన్న సమయాన్ని సరిగ్గా వినియోగించుకుంటూ పరీక్షలకు సిద్ధంకావాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు.సిలబస్ ను ఎప్పటికప్పుడు పూర్తి చేసుకుంటూ ఒత్తిడి లేకుండా చదవాలన్నారు. విద్యార్థులందరూ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. పదిలో పదికి పది పాయింట్లు సాధించిన విద్యార్థులతో కలిసి భోజనం చేస్తానని విద్యార్థులకు కలెక్టర్ హామీ ఇచ్చారు. సబ్జెక్టుల్లో ఎటువంటి సందేహాలు ఉన్నా ఆయా ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని అన్నారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులను నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి కలెక్టర్, అదనపు కలెక్టర్ మధ్యాహ్న భోజనం చేశారు. ప్రతి రోజు మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని అందించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పి రామారావు, కళాశాల ప్రిన్సిపల్ ప్రశాంతి, తహసిల్దార్ మల్లేష్, ఎంపీడీవో సురేష్, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**








**నిర్మల్ ఫిబ్రవరి 17, సూర్య మేజర్ న్యూస్**

పదవ తరగతి పరీక్షల్లో మరోసారి ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్.ఎస్.సి పరీక్షలపై విద్యాశాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పదిలో ఉత్తమ ఫలితాలు సాధించేలా అధికారులకు, ఉపాధ్యాయులకు పలు కీలక సూచనలు జారీ చేశారు. గత రెండు సంవత్సరాలుగా పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో రాష్ట్రంలోనే నిర్మల్ జిల్లా మొదటి స్థానంలో నిలుస్తూ వచ్చామని, ఈ సంవత్సరం కూడా ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. విద్యార్థులకు ఎప్పటికప్పుడు మధ్యంతర సన్నద్ధ పరీక్షలు నిర్వహిస్తూ బోర్డు పరీక్షలకు సిద్ధం చేయాలన్నారు. పరీక్షల్లో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. నిరంతరం ప్రత్యేక తరగతులను నిర్వహిస్తూ, అన్ని సబ్జెక్టుల్లో విద్యార్థుల అనుమానాలను నివృత్తి చేయాలన్నారు. పరీక్షల కోసం సన్నద్ధానికి ప్రత్యేకంగా సమయసారిణి రూపొందించాలన్నారు. విద్యార్థులను మానసికంగా దృఢంగా చేసి పరీక్షలపై భయాన్ని తొలగించాలని తెలిపారు. పాఠాలను సులభంగా గుర్తుంచుకునే విధంగా మెలుకువలు నేర్పించాలన్నారు. సబ్జెక్టుల వారిగా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ఆయా సబ్జెక్టుల ఉపాధ్యాయులచే వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. పరీక్షలు సమీపిస్తున్నందున వంద శాతం విద్యార్థులు తరగతులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అంకిత భావంతో పనిచేసి ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలన్నారు. పరీక్షల నిర్వహణ, ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు శాతానికి సంబంధించిన వివరాల నివేదికలను ఎప్పటికప్పుడు అందజేయాలన్నారు. విద్యార్థుల సంఖ్య, పూర్తి చేసిన సిలబస్, ప్రత్యేక తరగతుల నిర్వహణ, పరీక్షలకు సన్నద్ధమవుతున్న వివరాలను పాఠశాలల వారిగా కలెక్టర్ ఆయా ప్రధానోపాధ్యాయులతో చర్చించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఈఓ పి. రామారావు, ఎంఈఓలు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కేజీబీవీల ప్రత్యేక అధికారులు ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు పండ్లు పంపిణీ

**- ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు**

**ముధోల్,17ఫిబ్రవరి'సూర్య మెజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర సాధకుడు క ల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జ న్మదిన వేడుకలను నియోజక వర్గ బీఆర్ఎస్ సమితి సభ్యులు కిరణ్ కుమార్ కొమ్రెవార్ పిలు పు మేరకు మండల కేంద్రమైన ముధోల్ లో ఘనంగా నిర్వ హించారు. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు సోమవా రం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగు లకు పండ్లను పంచి పెట్టారు.అ నంతరం కేసీఆర్ జన్మదిన సం దర్భంగా ఆసుపత్రి ఆవరణలో మొక్కను నాటారు.ఈ సం ద ర్భంగా కార్యకర్తలు మాట్లాడు తూ రాష్ట్రం కోసం కేసీఆర్ ప్రా ణత్యా గానికి సిద్ధపడి తెలంగా ణ సాధించారని తెలిపారు. తెలంగాణలో అన్ని వర్గాలకు సమన్యాయం చేసిన ఘనత కేసీఆర్కే దక్కిందన్నా రు.బం గారు తెలంగాణ కేసీఆర్ తోనే సాధ్యమవుతుందన్నా రు.కేసీ ఆర్ నిండు నూరేళ్లు ఆయురా రోగ్యాలతో ఉండాలని భగవం తుని కోరుకున్నారు.అనంతరం కేక్ ను కట్ చేసి మిఠాయిలను ఒకరి నొకరు పంచి పెట్టుకున్నా రు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బండారి గంగాధర్, మాజీ సర్పంచ్ మరిభ,కన్నోల్ల అంజ య్య, లతీఫ్, పండరి,గం గాధర్, లక్ష్మణ్, విఠల్ కాంబ్లె, యూను స్,కొంద్రు భూమ్మన్న రెడ్డి,గంగాధర్ తో పాటు తదితరలున్నారు.



## దివ్యాంగులకు సహాయకంగా ఉపకరణాల పంపిణీకి చర్యలు

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మొదటి పేజీ తరువాయి...**

ఈ నెల 18వ తేదీన చెన్నూర్ పట్టణంలోని మైనార్టీ ఫంక్షన్ హాల్, బెల్లంపల్లి, తాండూర్, కాసిపేట, నెన్నెల, భీమిని, కన్నెపల్లి, మందమర్రి రూరల్ / అర్బన్ ప్రాంతాల వారికి ఈ నెల 19వ తేదీన బెల్లంపల్లి పట్టణంలోని పద్మశాలి భవన్ సమీపంలో గల సింగరేణి కళావేదిక, లక్షెట్టిపేట, దండేపల్లి, జన్నారం మండలాల వారికి ఈ నెల 20వ తేదీన లక్షెట్టిపేట మండల కేంద్రంలోని రైతు వేదిక వ్యవసాయ మార్కెట్ యార్డు)లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. శారీరక దివ్యాంగులకు బ్యాటరీ ఆపరేటెడ్ ట్రైసైకిల్, మూడు చక్రాల రిక్షా, వీల్ చైర్, చంక కర్రలు, చేతి కర్రలు, బదిరులకు (మూగ, చెవిటి) శ్రవణ యంత్రాలు, అందులకు ప్రత్యేక మొబైల్ ఫోన్లు, చేతి కర్రలు, మానసిక దివ్యాంగులకు ప్రత్యేక కిట్లు అందించడం జరుగుతుందని తెలిపారు. నిర్ణీత తేదీలలో ఉదయం 9 గం.ల నుండి సాయంత్రం 5గం. వరకు శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ.సి.డి.ఎస్. మంచిర్యాల ప్రాజెక్టు సి.డి.పి.ఓ. విజయలక్ష్మి, సూపర్వైజర్స్, అలింకో సంస్థ ప్రతినిధులు, ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి ఎండి. ఫర్జానా బేగం, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఆనంద్, సఖీ సిబ్బంది, డి. హెచ్.ఈ. డబ్ల్యు, చైల్డ్ లైన్ సిబ్బంది, సంబంధిత అధికారులు, దివ్యాంగులు పాల్గొన్నారు.



## ఆదాయపు పన్ను చెల్లింపు ప్రక్రియ సక్రమంగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మొదటి పేజీ తరువాయి...**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ, వ్యవసాయేతర భూముల రిజిస్ట్రేషన్, మార్పుల ప్రక్రియలలో భాగంగా సబ్-రిజిస్ట్రార్తో పాటు మండల తహశిల్దార్ కార్యాలయంలో జరిగే





లావాదేవీలకు సంబంధించి వచ్చే ఆదాయానికి పన్ను చెల్లింపు ప్రక్రియ సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. రిజిస్ట్రేషన్ సమయంలో 10 లక్షల రూపాయల కంటే ఎక్కువ మొత్తంలో లావాదేవీ జరిగే సమయంలో పాన్ కార్డు సమర్పించని వారు ఫారం-60 జత చేయాలని,సంబంధిత రిజిస్ట్రార్ /తహశిల్దార్ ఫారం-61 ద్వారా వివరాలు నమోదు చేయాలని, పాన్ కార్డ్ కలిగి ఉండి 30 లక్షల రూపాయల కంటే ఎక్కువ మొత్తంలో లావాదేవీ జరిగినప్పుడు సంబంధిత రిజిస్ట్రార్ తహశిల్దార్ ఫారం-61 (ఎ) ద్వారా వివరాలు నమోదు చేయాలని తెలిపారు. కార్యాలయాలకు సంబంధించి ఐ.టి.ఖాతా తెరిచేందుకు సంబంధిత కార్యాలయం టాన్ నంబర్, చిరునామా,ఈ-మెయిల్,కార్యాలయం తరుపున అధికారిక వ్యక్తుల పాన్ కార్డు నకలు ప్రతి జతపరచవలసి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల సబ్-రిజిస్ట్రార్ ప్రియాంక, వివిధ మండలాల తహశిల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అదుపు తప్పి చెట్టును ఢీ కొని ఇద్దరు దుర్మరణం

**సారంగాపూర్,ఫిబ్రవరి 17, సూర్య మేజర్ న్యూస్**

సారంగాపూర్ మండల్ ధని గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు అయిటి మహేందర్ (45),కొప్పుల సాయన్న (50) సంవత్సరాలు వీరు ద్విచక్ర వాహనం పైన నిర్మల్ మార్కెట్కి వెళ్లి తిరిగి ధని గ్రామానికి వస్తుండగా మధ్యాహ్నం సమయంలో చించొలి(బి) ఆర్ఆర్ గార్డెన్స్ దగ్గర వాహనం అదుపు తప్పి చెట్టును ఢీ కొనగా వెనుకాల కూర్చున్న మెంగ సాయన్న తీవ్రంగా గాయపడి మరణించడని,వాహనం నడిపిన మహేందర్ తీవ్ర గాయలతో చికిత్స పొందుతూ సాయంత్రం నిర్మల్ ప్రైవేట్ ఆసుపత్రిలో మరణించడని, ఈ విషయం పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

## శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న భూక్యా జాన్సన్ నాయక్

**కడెం, ఫిబ్రవరి 17,సూర్య మేజర్ న్యూస్**

కడెం మండలం లింగాపూర్లో జరుగుతున్న శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ప్రతిష్టాపనలో భూక్యా జాన్సన్ నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.. అనంతరం కమిటీ సభ్యులు భూక్యా జాన్సన్ నాయకును ఘనంగా సన్మానించారు... అనంతరం మహాశివరాత్రి ఉత్సవాలకు సంబంధించిన గోడపత్రులను ఆవిష్కరించారు. బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు కేసీఆర్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.. అనంతరం జన్మదిన సందర్భంగా మొక్కలు నాటారు.. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కడెం మండల అధ్యక్షుడు జీవన్ రెడ్డి, బిఆర్ఎస్ కడెం మండల యూత్ అధ్యక్షుడు కమ్మల స్వామి,మాదాసు నగేష్,కుమ్మరి రంజిత్,కసుల రాజేష్,కలకుంట్ల నరేష్,గర్క రాజేష్, కోలా నరేష్, మాదాసు రాజేష్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ యోగా కప్ - 2025 పోటీలకు ఆహ్వానం

## - డ్రీమ్ యోగ&ఫిట్నెస్ సొసైటీ అధ్యక్షులు ముల్కల్ల శంకర్

**మందమర్రి,ఫిబ్రవరి17,సూర్య మేజర్ న్యూస్**



డ్రీమ్ యోగ& ఫిట్నెస్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ నెల 23వ తారీఖున మందమర్రి పట్టణంలోని సింగరేణి పాఠశాల మైదానంలో నిర్వహిస్తున్న ఇన్విటేషన్ తెలంగాణ యోగ కప్ – 2025 పోటీలకు రాష్ట్ర నలుమూలల నుండి యోగా గురువులు,యోగ అభ్యాసకులు పాల్గొని యోగ ఆసనముల పోటీల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డ్రీమ్ యోగ ఫిట్నెస్ సొసైటీ అధ్యక్షుడు, యోగ గురువు ముల్కల్ల శంకర్ కోరారు. సోమవారం సింగరేణి యోగ శిక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ యోగా పోటీలకు రాష్ట్ర నలు మూలల నుండి 400 మంది పార్టీసిపెంట్లు, 50 మంది జడ్జిలు, 100 మంది ఆర్గనైజర్లు హాజరవుతున్నారని తెలిపారు.6 నుండి మొదలుకొని 71 సంవత్సరముల వయస్సు పై బడిన వారికి, వారి వయస్సుకు దగ్గట్టుగా ఆసనాలను కేటాయించి, 5 సంవత్సరాల వ్యత్యాసంతో వయస్సు వారీగా 14 కేటగిరిలుగా యోగాసన పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. 14 కేటగిరిల్లో ఫస్ట్ ప్రైజ్ సాధించిన వారికి మరల పోటీ నిర్వహించి గ్రాండ్ చాంపియన్ గా ఎన్నిక అవుతారని తెలిపారు. అనంతరం 365 యోగా సూర్య నమస్కార పోటీ ఉంటుందని, చక్కటి యోగాను ప్రదర్శించిన స్త్రీ లకు యోగ పుత్రిక, పురుషులకు యోగ పుత్రుడులుగా ఎన్నుకుంటామని తెలిపారు. అలాగే యోగా మీద రెండు నిమిషాల పాటు ఉపన్యాస పోటీ ఉంటుందని వీరికి మొదటి, రెండోవ, మూడోవ బహుమతులను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం ఈ నెల ఫిబ్రవరి 23వ తారీఖు (ఆదివారం) ఉదయం 9 గంటలకు ముఖ్య అతిథులచే కార్యక్రమం ప్రారంభం అవుతుందని, 10 గంటల నుండి యోగా పోటీలు ప్రారంభం అవుతాయని, సాయంత్రం 7 నుండి 8 గంటల వరకు బహుమతి ప్రదానోత్సవం ఉంటుందని, 8 నుండి 9 గంటల వరకు గురు పూజోత్సవం ఉంటుందని తెలిపారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చే వారికి బోజన, వసతికై రూం సౌకర్యాలను కల్పించామని, అలాంటి వారు కమిటీ కి ముందస్తు సమాచారం అందించాలని తెలిపారు. ఇతర వివరాలకై 9912834566 గల నంబరుకు సంప్రదించాలని కోరారు. వయస్సు నిర్ధారణ కొరకు ఆధార్ కార్డు జీరాక్స్ కాపీని వెంట తీసుకుని రావాలని కోరారు. ఈ కార్యక్రమం వ్యాపార ఉద్దేశంతో చేస్తున్నది కాదని, సింగరేణి ప్రోద్భలంతో, దాతల సహకారంతో, మిత్రుల ప్రోత్సాహంతో యోగ ఆవశ్యకతను ప్రతి ఇంటికి చేర్చాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు.యోగా పురస్కార వేదికగా తీసుకుని ఈ కార్యక్రమానికి యోగా గురువులు, అభ్యాసకులు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డ్రీమ్ యోగ అండ్ ఫిట్నెస్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ గంప అనిల్, డ్రీమ్ యోగ కమిటీ సభ్యులు దామోదర్, మద్ది శంకర్, లయోల కుమార్, చిట్టంపల్లి లక్ష్మయ్య, పూసాల ఓదెలు, మచ్చయ్య, శ్రీనివాస్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీల అమలుకు ఈనెల 20 న చలో హైదరాబాద్ పోస్టర్ల విడుదల

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 17, సూర్య మేజర్ న్యూస్.**

రామకృష్ణాపూర్ ఐఎఫ్టీయూ కార్యాలయంలో సిపిఐ ( ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ పోస్టర్లను సోమవారం విడుదల చేయడం జరిగింది, ఈ సందర్భంగా సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ మండల నాయకులు గజ్జి మల్లేష్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ లు, అమలు చేస్తామని, ఏడవ గ్యారెంటీ ప్రజాస్వామ్యాన్ని కూడా కాపాడుతామని ఎన్నికల ముందు అధికారంలోకి రాగానే వందరోజుల లోఅమలు చేస్తామని ప్రకటించింది కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి14 నెలలైనా ఆర్ గ్యారెంటీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైంది,రైతు భరోసా 15000 ఎకరాకు, మహిళలకు మహాలక్ష్మి పథకం క్రింద ప్రతి మహిళకు నెలకు2500, వృద్ధాప్య పింఛన్ 4000, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు, కొత్తగా పెళ్లి అయిన వధూ,వరులకు కళ్యాణ లక్ష్మి పథకం కింద లక్ష రూపాయలు తో పాటు తులం బంగారం లాంటి



అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని ఈ హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఈ హామీల అమలు కొరకు సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఈ కార్యక్రమం కు ప్రజలు పెద్ద ఎత్తున హాజరై నిరసన తెలిపి అధికార కాంగ్రెస్ పార్టీకి కళ్ళు తెరిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యకర్తలు, గజ్జి మల్లేష్, ముత్యాల వెంకటేష్ , అప్పారావు, శేఖర్, రంజిత్, నాగరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## నేడే ఆర్ఎంపి, పిఎంపిల ఆత్మగౌరవ మహాసభ

## - హైదరాబాద్ లోని ఇందిరా పార్కు వద్ద మహాసభ

## - సీనియర్ గ్రామీణ వైద్యులు సింగని వీరస్వామి

**శ్రీరాంపూర్, ఫిబ్రవరి 17, సూర్య మేజర్ న్యూస్:**



తెలంగాణ రాష్ట్రంలోని ఆర్ఎంపి, పిఎంపిలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి మంగళవారం హైదరాబాద్ లోని ఇందిరా పార్కులో నిర్వహించే ఆత్మగౌరవ మహాసభను విజయవంతం చేయాలని మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్కు చెందిన సీనియర్ గ్రామీణ వైద్యులు సింగని వీరస్వామి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలలోని గ్రామీణ వైద్యులపై టీజీఎంసి, ఎన్ఎంసి, ఐఎంసి డాక్టర్ల ఆధ్వర్యంలో దాడులు, అక్రమ కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు.తరతరాల నుంచి గ్రామీణ వైద్యులుగా వైద్యం (ప్రాథమిక కేంద్రం) చేస్తూ జీవనోపాధి కొనసాగిస్తూ తన కుటుంబాన్ని పోషించుకుంటూ చాలీచాలని డబ్బులతో పేద ప్రజలకు సేవ చేస్తున్నామని పేర్కొన్నారు. గ్రామీణ వైద్యుల కష్టాన్ని, మనోవేదనని గుర్తించిన ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 428, 429 జీవోల ద్వారా (పారామెడికల్) ఆర్ఎంపి, పిఎంపి లకి శిక్షణ అవసరమని గుర్తించారని పేర్కొన్నారు. పేద ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుకునే దిశలో ఆర్ఎంపి, పి.ఎం.పిలు అవసరమని డాక్టర్గా ఆయన గుర్తించారని గుర్తు చేశారు. 01/10/2009 నుండి 01/04/2012 వరకు ప్రభుత్వ డాక్టర్ల ఆధ్వర్యంలో డాక్టర్లచే వెయ్యి గంటల ట్రైనింగ్ ఇప్పించి 104,108లో సేవలను ఉపయోగించుకుందని పేర్కొన్నారు.సీఎం ప్రమాదవశాత్తు మరణించడంతో సర్టిఫికెట్స్ ఇవ్వడం ఆగిపోయాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్ఎంపి, పిఎంపిలకు సర్టిఫికెట్లు ఇచ్చి ప్రాథమిక కేంద్రాలు నడుపుకునే విధంగా అవకాశం కల్పించాలని కోరారు. ప్రభుత్వం ఆలోచించి ఆర్ఎంపి, పిఎంపిలకు ప్రభుత్వ డాక్టర్ల ద్వారా శిక్షణ ఇచ్చి ఆదుకోవాలని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మా ఆవేదన తెలపడం కోసమే ఆర్ఎంపి, పిఎంపిల ఉమ్మడి ఆత్మగౌరవ మహాసభ ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఏ రాజకీయ పార్టీలకు సంబంధం లేకుండా రాజకీయాలకు అతీతంగా ఆర్ఎంపి, పిఎంపిల ఆత్మగౌరవ మహాసభ జరుగుతుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం పునర్ ఆలోచనతో ఆర్.ఎం.పి, పి.ఎం.పి లకు న్యాయం చేయవలసిందిగా ఆర్ఎంపి, పిఎంపిల కుటుంబాన్ని ఆదుకోవలసిన బాధ్యత పై ప్రభుత్వం ఆలోచించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు.

## రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 17, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి శ్రీ బుగ్గ రాజేశ్వర స్వామి దేవాలయానికి ప్రారంభమైన రోడ్డు పనులను స్థానిక




కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు.అనంతరం శ్రీ బుగ్గ రాజేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో,అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నారు.ఎన్నో ఏండ్లు ఎదురుచూస్తున్న భక్తులకు రోడ్డు మార్గం ప్రారంభంతో కల నెరవేరబోతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

**కాసిపేట, ఫిబ్రవరి 17, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసి, ముత్యంపల్లి గ్రౌండ్ లో మొక్కలు నాటి బారసా పార్టీ క్యాలెండర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో భారాసా పార్టీ మండల అధ్యక్షుడు రమణా రెడ్డి, పల్లె చంద్రయ్య, మంజుల రెడ్డి, వాసుదేవ్, మోటూరి వేణు,లంక లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## రేషన్ బియ్యం అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు

## - జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్

**ఆసిఫాబాద్ ప్రతినిధి 17 ఫిబ్రవరి సూర్య మేజర్ న్యూస్**

రేషన్ బియ్యం అక్రమ రవాణాకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదుచేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారితో కలిసి పౌరసరఫరాల ఉపతహసిల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థ కార్యకలాపాలను జిల్లాలో సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు.రేషన్ డీలర్లు ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని,పి.డి.ఎస్ బియ్యం అక్రమంగా కొనడం, అమ్మడం చేసిన వారిపై పి. డి. ఎస్. కంట్రోల్ ఆర్డర్ 2016 ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు చౌక ధరల దుకాణాల ద్వారా బియ్యాన్ని అందిస్తుందని, రేషన్ కార్డు దారులు ఈ బియ్యాన్ని కుటుంబ అవసరాల కోసం వినియోగించాలని, విక్రయించకూడదని తెలిపారు. ఎవరైనా పి.డి.ఎస్. బియ్యం అక్రమంగా కొనుగోలు, విక్రయించినట్లు గుర్తించినట్లయితే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని,వారి రేషన్ కార్డు తొలగించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని కార్యదర్శుల వినతి

**జన్నారం, ఫిబ్రవరి 17, సూర్య మేజర్ న్యూస్ :**

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం మండల కార్యదర్శి ఎంపీడీవో ఉమర్ షరీఫ్ కు వినతిపత్రం అందజేశారు. గత ఆగస్టు నుంచి నిధులు లేక గ్రామాల్లో పనులు చేయలేక ఇబ్బందులు పడుతున్నామని కార్యదర్శులు వాపోయారు. ఇప్పటివరకు చేసిన పనులకు డబ్బులు విడుదల రాక ఏమి చేయాలో తోచక అప్పులు చేసి పనులు చేయించాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఫర్మ్ వాళ్లు క్రెడిట్ ఇవ్వకపోతే మార్చి ఒకటి నుంచి గ్రామపంచాయతీల నిర్వహణ చేయలేమని వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన ఎారిలో కార్యదర్శుల సంఘం అధ్యక్షులు లకావత్ శ్రీనివాస్, జలంధర్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులను
# స్వయంగా స్వీకరించిన జిల్లా కలెక్టర్
### - ప్రజావాణి కి 69 దరఖాస్తులు

**ఆదిలాబాద్ ఫిబ్రవరి 17,సూర్య మేజర్ న్యూస్**







ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా పాలనాధికారి రాజర్షి షా వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఈ రోజు ప్రజావాణిలో 69 దరఖాస్తులు వివిధ రకాల సమస్యల పై వచ్చాయని అన్నారు. వివిధ శాఖలకు సంబంధించి పంచాయితి, విద్యుత్, వ్యవసాయం, విద్యా, వైద్యం, మహిళా శిశు సంక్షేమ శాఖ, మున్సిపల్, రెవెన్యూ, తదితర శాఖలకు సంబంధించిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు ఇస్తూ దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు ఈ ప్రజావాణి లో రెవెన్యూ డివిజన్ అధికారి వినోద్ కుమార్, ఆయా శాఖల జిల్లా అధికారులు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వదు వరులను ఆశీర్వదించిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి

**ఆదిలాబాద్ ఫిబ్రవరి 17,సూర్య మేజర్ న్యూస్**

యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సాయి చరణ్ గౌడ్ ఎంగేజ్మెంట్ కార్యక్రమానికి హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి. ఈసందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.



అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి,పసుల చంటి, జైనథ్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాకేష్‌ల జన్మదిన వేడుకలు ఇచ్చోడ మండల కాంగ్రెస్ కమీటి కార్యాలయంలో నిర్వహించగా అట్టి జన్మదిన వేడుకలకు హాజరై వారికీ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా కేక్ కట్ చేయించి వారికీ తినిపించడం జరిగింది. కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమీటీ చైర్మెన్ గంగారెడ్డి ,ఇచ్చోడ మార్కెట్ కమీటి చైర్మన్ కోటేష్ , జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్, ఇచ్చోడ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ నారాయణ రెడ్డి, సీనియర్ నాయకులు దామోదర్ రెడ్డి, ఆదిలాబాద్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ సామా రూపెష్ రెడ్డి , సామన్‌పల్లి శేఖర్,ముస్తాఫా,లక్ష్మణ్,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు వేముల, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు పరమేశ్వర్, ఇచ్చోడ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ క్రాంతి కిరణ్, తలమడుగు యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సాయి కిరణ్, టౌన్ యూత్ ప్రెసిడెంట్ రంజిత్ రెడ్డి తదితరలు పాల్గొన్నారు.

## ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ఎమ్మార్వోకు వినతి

**జన్నారం, ఫిబ్రవరి 17, సూర్య మేజర్ న్యూస్ :**

అర్హులైన వారందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ సోమవారం గ్రామీణ పేదల సంఘం ఆధ్వర్యంలో ఎమ్మార్వో రాజ మనోహర్ రెడ్డికి గ్రామీణ పేదల సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. పొనకల్ పంచాయతీ పరిధిలోని గాంధీనగర్ శివారులో గల సర్వే నెంబర్ 72, 73, 74 లోని సీలింగ్ భూమిని పేదలకు పంచాలని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. అందజేసిన వారిలో గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.రాందాస్, వెంకటాద్రి, ఎల్లయ్య, వేముల నర్సయ్య, గోపి చంద్రయ్య, తదితరులు ఉన్నారు.



## బెల్లంపల్లి టేకులబస్తిలో రామాలయం ప్రారంభం

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 17, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలో సుదీర్ఘ చరిత్ర గల శతాబ్ద కాలంనాటి టేకులభస్తి రామాలయాన్ని మడికొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ పులియాల కిషన్- జయమాల, సీఐ ముస్క శ్రీనివాస్ -చైత్ర లు,పేద పండితుల



మంత్రోత్సరణల మధ్య పూజలతో ప్రారంభించారు. మొదట సిఐ కిషన్- జయమాల దంపతులు ద్వజస్థంభాన్ని, ఆ తర్వాత రాముడు, సీత, ఆంజనేయ స్వామి, ఇతర విగ్రహాలను ఆలయంలో ప్రతిష్టించారు. తదుపరి సర్కిల్ ఇన్స్పెక్టర్ పులియాల కిషన్ మాట్లాడుతూ తాను పుట్టిన ఈ బస్తిలో భార్య పిల్లలతో కలిసి బస్తి ప్రజల మధ్య ఆలయ ప్రారంభోత్సవంలో పాల్గొనడం జీవితంలో మర్చిపోలేని గట్టం అన్నారు. వంద సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర గల రామాలయంను పునర్నిర్మాణం చేసిన ఈ ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపనలు చేయడం తమకెంతో ఆనందంగా ఉందన్నారు. ప్రజలు భక్తులు తమకి ఇచ్చిన సహాయ సహకారాలు మరవలేని అన్నారు ఈ ఆలయం అభివృద్ధికి అన్ని వేళల కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## హలో ఆర్ఎంపి, పిఎంపి చలో హైదరాబాద్..
### - గోడ ప్రతులను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వినోద్.

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 17, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ చేతుల మీదుగా రాష్ట్ర ఆర్ఎంపి,పిఎంపీల ఆత్మగౌరవ వాల్ పోస్టర్ కరపత్రాలను ఆవిష్కరించడం జరిగినది. ఎమ్మెల్యే ఆర్.ఎం.పి, పి.ఎం.పి వైద్యులకు అన్ని రకాలుగా బాసటగా నిలుస్తామని తెలపడం సంతోషకరమైన విషయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి పిఎంపి పట్టణ అధ్యక్షుడు పోలు శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రజలకు సేవ చేస్తున్న మాపై



దాడులు ఆపాలని, ఆర్.ఎం.పి, పిఎంపీలకు ప్రభుత్వం శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్స్ ఇవ్వాలని, రాజకీయాలకతీతంగా అందరూ తమ ఆత్మ గౌరవానికి కాపాడుకోవడానికి కలిసికట్టుగా అందరూ రావాలని, ఇది అందరి సమస్య అని, ప్రతి ఒక్కరు ఇందులో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల రవి, బెల్లంపల్లి నియోజకవర్గం కార్యదర్శి రమణాచారి, బెల్లంపల్లి మండల అధ్యక్షులు వడ్లకొండ దశరథం, బెల్లంపల్లి టౌన్ పట్టణ అధ్యక్షులు పోలు శ్రీనివాస్, కోశాధికారి గుండా రాజేశం, సీనియర్ నాయకులు బ్రహ్మానందం, లక్ష్మీనాచారి, బొంతల పోషం, బాపు, రాజశేఖర్, నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు భూపతి రాజు తదితరులు పాల్గొన్నారు.

## కోనేరు చారిటిబుల్ ట్రస్ట్ క్రికేట్ టోర్నమెంట్ ప్రారంభం

**కౌటాల, సూర్య మేజర్ న్యూస్**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా,సిర్పూర్ టీ, నియోజకవర్గం కౌటాల మండల కేంద్రంలోని భలేపల్లి గ్రామం వారి ఆధ్వర్యంలో సోమవారం కోనేరు చారిటిబుల్ ట్రస్ట్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి డోంగ్రీ అనూష మధుకర్, మాలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అదే వసంతరావు మాజీ సర్పంచ్ జాడే కుషాబ్ రావ్ గ్రామ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ హక్కుల దండోరా పట్టణ ఇన్చార్జిగా విజయ్ కుమార్

**మందమర్రి, ఫిబ్రవరి 17, సూర్య మేజర్ న్యూస్.**

మాదిగ హక్కుల దండోరా మందమర్రి పట్టణ ఇన్చార్జిగా కొలుగూరి విజయ్ కుమార్ మాదిగ నియామకమయ్యారు. మాదిగ హక్కుల దండోరా జాతీయ అధ్యక్షుడు దండు సురేందర్ మాదిగ, రాష్ట్ర అధ్యక్షులు కొంగరి శంకర్ మాదిగ ఆదేశాల మేరకు మందమర్రి పట్టణ ఇన్చార్జి గా కొలుగూరి విజయ్ కుమార్, కో కన్వీనర్లుగా సుద్దాల జనార్ధన్ మాదిగ, భత్తుల సరిత లను నియమిస్తూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దళితరత్న చిలుక రాజనర్సు మాదిగ నియామక పత్రాన్ని సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా చిలుక రాజనర్సు మాదిగ మాట్లాడుతూ మాదిగ హక్కుల దండోరా పునర్నిర్మాణంలో భాగంగా మందమర్రి పట్టణంలోని అన్ని వార్డుల్లో కమిటీలను నియమించి జాతీయ ఐక్యత, హక్కుల, ఆత్మగౌరవం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికిల్ల దుర్గయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకునూరి రాజ్ కుమార్ మాదిగలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి
### -జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ప్రతినిధి,ఫిబ్రవరి 17, సూర్య మేజర్ న్యూస్**

కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సోమవారం ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జిల్లాలో ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని



అధికారులను ఆదేశించారు. రూట్ ఆఫీసర్లు, పోలీస్ అధికారులతో కలిసి అన్ని పోలింగ్ కేంద్రాలకు చేరుకునే దారి, దూరం, పోలింగ్ కేంద్రానికి చేరుకునేందుకు పట్టు సమయం తదితర అంశాలను పరిశీలించాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహణకు ఏర్పాటు చేయాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి పటిష్ట పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలని సూచించారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో దివ్యాంగ ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా వీల్ చైర్, ర్యాంపు వంటి ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. ఇప్పటివరకు జిల్లాకు చేరుకున్న పోలింగ్ సామాగ్రికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ సిబ్బంది సామాగ్రి తరలింపునకు సంబంధించిన వాహనాలను సమకూర్చుకోవాలన్నారు. ఉపాధ్యాయ, పట్టభద్రుల కామన్ పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలను తీసుకోవాలన్నారు. ఎన్నికల సిబ్బందికి మరోసారి శిక్షణ నిర్వహించి, నమూనా ఎన్నికను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్, నిర్మల్, బైంసాల ఆర్డీవోలు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి లు, జెడ్పి సీఈవో గోవింద్, డిపిఓ శ్రీనివాస్, ఎక్సైజ్ అధికారి ఎం.ఎ. రజాక్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## హలో ఆర్ఎంపి చలో హైదరాబాద్ పోస్టర్ల విడుదల

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 17, సూర్య మేజర్ న్యూస్.**

హైదరాబాదు ఇందిరా పార్క్‌లో మంగళవారం జరిగే హలో ఆర్ఎంపి చలో హైదరాబాద్ గ్రామీణ వైద్యుల ఆత్మ గౌరవ సభ పోస్టర్లను సోమవారం రామకృష్ణాపూర్ పట్టణంలోని ఆర్.ఎం.పి పి.ఎం.పి వైద్యులు అనుభవ వైద్యుల సంఘం కార్యాలయంలో విడుదల చేశారు ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు ఓడ్నాల సత్యనారాయణ ఆనె బుచ్చన్న మాట్లాడుతూ గ్రామీణ వైద్యుల ఆత్మ గౌరవ సభను విజయవంతం చేయాలని ప్రతి వైద్యుడు బాధ్యతగా హాజరుకావాలని కోరారు గతంలో డాక్టర్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో 1273 జీవో ఇచ్చారని జీవ ప్రకారం తెలంగాణలో 13 వేల మందికి శిక్షణ కూడా ఇచ్చారన్నారు వీరందరికీ ప్రభుత్వం వెంటనే సర్టిఫికెట్స్ జారీ చేయాలని ఆర్ఎంపి పి.ఎం.పి లకు ప్రభుత్వ గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు పేద ప్రజలకు వైద్యం అందిస్తున్న ఆర్.ఎం.పి పిఎంపీ వైద్యులపై మెడికల్ కౌన్సిల్ దాడులు ఎక్కువ అయ్యాయని మెడికల్ కౌన్సిల్ దాడులను వెంటనే నిలిపివేయాలని తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ఆర్.ఎం.పి పిఎంపి వైద్యులపై పెట్టిన అక్రమ కేసులను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి పిఎంపిల పట్టణ అధ్యక్షులు ఓడ్నాల సత్యనారాయణ జనరల్ సెక్రెటరీ ఆనె బుచ్చన్న కోశాధికారి ఎండి సలీం లక్ష్మీనారాయణ చాంద్ పాషా డి ఆర్ స్వామి డి రవి ఆర్ రాజన్న కుమార్ కే సత్యనారాయణ ఎస్ రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన దివ్యాంగులకు ఉపకరణాలు
### - మున్సిపల్ కమీషనర్ రాజలింగు

**మందమర్రి, ఫిబ్రవరి 17, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి మండలంలోని అర్హులైన దివ్యాంగులు ఉపకరణాలు, సహాయ పరికరాల గుర్తింపు కొరకు బెల్లంపల్లి సింగరేణి కళావేదిక భవన్‌లో ఈనెల 19వ తారీకు క్యాంపు నిర్వహించబడునని, అర్హులైన దివ్యాంగులందరూ ఈ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శారీరక దివ్యాంగులకు, బ్యాటరీ ఆపరేటర్ ట్రైసైకిల్, చేతి కర్రలు చంక కర్రలు, వీల్ చైర్స్, మూడు చక్రాల సైకిల్లు, చెవిటి, మూగ దివ్యాంగులకు, చెవి వెనుక ధరించి వినికిడి యంత్రాలు, అంద దివ్యాంగులకు, స్మార్ట్ కేన్, అందుల చేతి కర్ర, అంద విద్యార్థులకు స్మార్ట్ ఫోన్స్, మానసిక దివ్యాంగులకు, ఎంఎస్ఐఈడి కిట్, ఎంఆర్ కిట్ ఇవ్వబడునని, బ్యాటరీ ఆపరేటర్ ట్రై సైకిల్ పొందటానికి 80% శారీరక వికలాంగత్వం( చేతులు బాగుండి కాళ్ల వికలాంగత్వం కలిగి ఉన్న దివ్యంగులకు మాత్రమే) మిగిలినవి 40% శారీరక అంగవైకల్యం కలిగిన వారు ఉపకరణాలు, సహాయ ఉపకరణాలు పొందుటకు అర్హులని తెలిపారు. క్యాంపుకు వచ్చేటపుడు సదరం సర్టిఫికెట్, సదరన్ సర్టిఫికెట్ లేని పక్షంలో ఫిజీషియన్ ధ్రువీకరించిన ధ్రువపత్రం, యుడిఐడి కార్డు, రేషన్ కార్డు, ఆహార భద్రత కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, ఓటర్ ఐడి, తదితర ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలని కమిషనర్ సూచించారు.